మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 59
పేజీలు : 3
బుధవారం 17.09.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మధు యాష్కీ గౌడ్‌కు అస్వస్థత

- సెక్రటేరియట్‌లో



**షాకింగ్..**

**టి మీడియా, సెప్టెంబర్ 16,హైదరాబాద్:**

మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ అస్వస్థతకు గురయ్యారు. సెక్రటేరియట్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి వెళ్లిన ఆయన ఉన్నట్టుండి ఛాంబర్‌లో కళ్ళు తిరిగి పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన మంత్రి శ్రీధర్ బాబు సిబ్బందిని అలర్ట్ చేశారు. హుటాహుటినా మధు యాష్కీనీ చికిత్స నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## తెలంగాణలో..
# పాల కొరత



- అప్రమత్తం కాకుంటే డబ్బాపాలే గతి!
- తగ్గిన గేదెలు, ఆవులు
- పశు సంపద పెంచాలని ప్రతిపాదనలు

**టి మీడియా, సెప్టెంబర్ 16, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఈ రంగం రోజురోజుకీ క్షీణించిపోతున్న దుస్థితిని తాజా పశుగణన ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయి. పాల ఉత్పత్తిలో రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు, దిగుమతులపై ఆధారపడుతున్న పరిస్థితి, పశు సంపదలో వృద్ధి లేకపోవడం వల్ల ఏర్పడిన ప్రభావాలు గమనార్హం.

**దిగుమతులపై ఆధారపడుతున్న తెలంగాణ**

మీకు తెలుసా ప్రస్తుతం తెలంగాణలో రోజుకి సుమారు 26 లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. రాష్ట్రంలో ఉత్పత్తవుతున్న పాలు కేవలం 4 లక్షల లీటర్ల వరకు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. ఇది రాష్ట్ర అవసరాలను తీర్చేందుకు సరిపడే స్థాయిలో లేదు. పాడిపశువుల సంఖ్య తగ్గడం వల్ల పాల ఉత్పత్తిలో గణనీయమైన కోత వచ్చింది. ఇప్పటికే పాడిరైతులు పోసే పాలు రోజుకి కేవలం 50 వేల లీటర్ల వరకు తగ్గిపోవడం ఈ పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తోంది.ఇందుకు కారణం తెలంగాణలో పశుసంపద వృద్ధి చెందకపోవడమే. గేదెలు, ఆవుల సంఖ్య తగ్గడంతో పాడి, దాని అనుబంధ ఉత్పత్తులపై ప్రభావం పడింది. 2019 సంవత్సరంతో పోలిస్తే తాజాగా జరిగిన పశుగణనలో పాలు ఇచ్చే ఆవులు, గేదెలు, మేకల సంఖ్య గణనీయంగా తగ్గింది.



**తగ్గుతున్న పశు సంపద**

తాజా పశుగణనలో పశుసంఖ్య గణనీయంగా తగ్గినట్టు వెల్లడైంది.ఆవుల సంఖ్య 2019లో 42,32,383 ఉండగా, ఇప్పుడు 30,69,524కు తగ్గింది (27.48% తగ్గింపు)గేదెలు సంఖ్య 42,26,603 నుంచి 30,52,102కి తగ్గాయి (27.78% తగ్గింపు)మేకలు సంఖ్య 49,34,673 నుంచి 45,48,999కి తగ్గాయి (7.82% తగ్గింపు)

**జిల్లాల వారీగా చూస్తే**

సూర్యాపేట జిల్లాలో ఆవుల సంఖ్య 62.65% తగ్గగా, సంగారెడ్డి, మెదక్, మహబూబాబాద్ జిల్లాల్లో కూడా 40% పైగా తగ్గింది.గేదెలు సంగారెడ్డి జిల్లాలో 46.14%, మెదక్ 45,32%, మహబూబాబాద్‌లో 43,23% కామారెడ్డి 45.92% తగ్గాయి. మేకలు హైదరాబాద్‌లో 40.87%, రంగారెడ్డి జిల్లాలో 25.83 % క్షీణించాయి.

ఈ గణాంకాలు చూస్తే, పాడి పశువుల సంఖ్య క్షీణత ఏమాత్రం స్వల్పం కాదని స్పష్టంగా అర్థమవుతోంది.

**ప్రోత్సాహం లేకపోవడమే ప్రధాన సమస్య**

పాడి పరిశ్రమకు అవసరమైన ప్రోత్సాహం లేకపోవడమే రైతులు ఈ రంగం నుంచి దూరమవ్వడానికి ప్రధాన కారణం. రైతులకు ఆశించిన స్థాయిలో మద్దతు లేకపోవడం, పశువుల ఆహారం ఖరీదు పెరగడం, పశువైద్య సేవలు సమర్థవంతంగా లభించకపోవడం వంటి అంశాలు ఈ రంగాన్ని వెనుకకు నెడుతున్నాయి.జాతీయ నమూనా సర్వే ప్రకారం, తెలంగాణలో గ్రామీణ రైతు కుటుంబాల్లో కేవలం 0.87% మాత్రమే పాడి పశువుల పెంపకంతో ఉపాధిని పొందుతున్నారని తెలిసింది. ఇది దారుణమైన గణాంకం. ఇది పాడిపరిశ్రమ వైపు యువత, రైతుల్లో ఆసక్తి తగ్గినట్టు చూపిస్తుంది.

**పశు సంపద పెంచాలని ప్రతిపాదనలు**

సమస్య తీవ్రత, ప్రజావసరాల దృష్ట్యా పాడి రంగాన్ని ఆదుకునేందుకు పాడిపశువుల సంఖ్య పెంపుదల, ఇతర చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సమాఖ్య (విజయ డెయిరీ) ప్రభుత్వాన్ని కోరింది. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు పశువుల పంపిణీ పథకాన్ని చేపట్టాలని, వ్యక్తిగత లబ్ధిదారులకు వాటిని పంపిణీ చేయాలని విజయ డెయిరీ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది.

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్
# ముంచెత్తిన వరదలు

**8 మంది కార్మికులు మృతి!**

**టి మీడియా, సెప్టెంబర్ 16,ఢిల్లీ బ్యూరో:**



ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపువరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్?ఎఫ్?, ఎస్?డీఆర్?ఎఫ్? బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

**విద్యాసంస్థలకు సెలవులు**

డెహ్రాడూన్‌లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్‌దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.

**కార్మికుల మృతి**

ప్రేమ్‌నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్?గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**నీట మునిగిన తపకేశ్వర్ ఆలయం**

అదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయం నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు.

**ధామికి మోదీ ఫోన్**

అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు.ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు.వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

## రైతు సంక్షేమం దేశం మొత్తానికి ఆదర్శం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**టి మీడియా, సెప్టెంబర్ 16,ఢిల్లీ బ్యూరో:**



రైతులందరికీ ఉపయోగపడే విధంగా స్కీములన్నిటిని ఒకే గొడుగు కిందకు కేంద్ర ప్రభుత్వం తీసుకు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు.

**పామాయిల్ సాగులో తెలంగాణ ముందంజ**

ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయాలి..**

తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేంద్రప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేసి రేట్లు తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**అనుప్రియ పటేల్‌తో తుమ్మల భేటీ..**

అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ(మంగళవారం) కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ప్లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ప్లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి వల్ల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది

**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**టీ మీడియా,సెప్టెంబర్16,హైదరాబాద్ :**



కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించింది. కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు.బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.




## డబ్బులిస్తే నో ప్రాబ్లమ్

**కళ్లు కనిపించకున్నా డ్రైవింగ్ లైసెన్స్?కు ఓకే**

**రవాణా శాఖలో యథేచ్ఛగా దందా**

**టి మీడియా, సెప్టెంబర్ 16, హైదరాబాద్ బ్యూరో :**

కొంతమంది డ్రైవర్లు వయసు మీద పడ్డా కూడా అదే పనిని కొనసాగిస్తుంటారు. కానీ వయసుతో పాటు వచ్చే శారీరక మార్పులు, ముఖ్యంగా కంటి చూపు తగ్గడం వంటిది జరుగుతుంటుంది. దానివల్ల పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి డ్రైవర్లు రోడ్డుపై వెళ్లేటప్పుడు ముందున్న వాహనాలు, అలాగే దారి సరిగా కనిపించకపోవడంతో తరచుగా జరిగే ప్రమాదాలకు కారణమవుతున్నారు.ఇలా కళ్లు సరిగా కనబడకపోయినా, వైద్య పరీక్షల్లో పాసైనట్లు చూపించి డ్రైవింగ్? లైసెన్స్? పొందడం అనేది ఒక తీవ్రమైన సమస్యగా మారింది. కొందరు వ్యక్తులు లైసెన్స్ పొందడానికి ఆర్టీఏ కార్యాలయంలో కొంత డబ్బు చెల్లిస్తే వైద్య పరీక్షల్లో కంటి చూపు సరిగా ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం ఇస్తున్నారు. ఇలా దొంగ సర్టిఫికేట్స్? పొందడం వల్ల తరచుగా జరిగే ప్రమాదాలు చూస్తూనే ఉన్నాం. అలాంటి సంఘటనే ఇక్కడ జరిగింది.రెండు నెలల క్రితం ఘట్?కేసర్?లో ఓ ఆటో గుంతలో పడింది. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో ప్రయాణికులు బయటపడారు. ఆ తర్వాత కారణాలను ఆరా తీస్తే, ఆటో డ్రైవర్ 52 ఏళ్లు ఉన్నాయి. ఆయనకు కళ్లు మసకగా కనిపించడం వల్ల రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి వాహనాన్ని నడిపినట్లు ప్రయాణికులు గుర్తించారు. దీంతో ప్రయాణికులు డ్రైవర్?పై పోలీస్? స్టేషన్?లో కేసు పెట్టారు.

**ఉల్లంఘనలు ఏంటంటే**

డ్రైవింగ్? లైసెన్స్ పునరుద్ధరణకు ఫారం-1ఏ తీసుకుని గుర్తింపు పొందిన డాక్టర్?తో పరీక్షలు చేసుకోవాల్సి ఉండగా, కొంతమంది వైద్యులు ఆర్టీఏ కార్యాలయాల్లోనే తిష్ఠ వేసుకుని కూర్చుంటారు. లైసెన్సు రెన్యువల్? కోసం వచ్చిన వారి నుంచి రూ.200 నుంచి రూ.500 వరకు డబ్బులు తీసుకుని ఫారం-1ఏపై సంతకం చేస్తున్నారు. కొంతమంది దళారుల ద్వారా ఈ వ్యవహారం మరింత సులువుగా జరుగుతోంది. నగరంలోని పలు ఆర్టీఏ కేంద్రాల్లో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. దీనివల్ల కంటిచూపు సరిగ్గా లేకపోవడం, వినికిడి లోపం వల్ల రోడ్డు ప్రమాదాల రేటు పెరుగుతుంది.

**డబ్బులిస్తే చాలు లైసెన్సు**

50 సంవత్సరాలు పైబడిన వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు గడువు పూర్తయిన తర్వాత రెన్యువల్? కోసం తప్పనిసరిగా వైద్యుల ద్వారా ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. ఈ సర్టిఫికేట్?ను ఆరోగ్యంగా ఉన్న వారికే డ్రైవింగ్? లైసెన్సులను జారీ చేస్తారు. కానీ ఈ పరీక్షలు తూతూమంత్రంగా జరుగుతున్నాయి. ఆర్టీఏ ఆఫీస్?ల్లో ఉన్న వైద్యులకు డబ్బులిస్తే, ఏ పరీక్షలు చేయకుండానే వాహనదారుడు ఫిట్?గా ఉన్నట్లు సర్టిఫికేట్? ఇస్తున్నారు.

**నిబంధనలు ఇలా**

పరివాహన్? వెబ్?సైట్?లో లభించే ఫారం - 1ఏ డౌన్‌లోడ్ చేసుకోవాలి. గుర్తింపు పొందిన వైద్యుడితో అన్ని పరీక్షలు చేయించుకుని ధ్రువీకరణ పొందాలి. ఆ ఫారంలో వాహనదారుడి కంటి చూపు ఎలా ఉంది ఏమైనా వినికిడి లోపం ఉందా? ఇంకేదైనా వైకల్యం ఉందా? రక్తపోటు, మధుమేహం లాంటి పరీక్షలు చేసి వైద్యులు ధ్రువీకరించాలి. ట్రాన్స్‌పోర్టు వాహన డ్రైవర్లు వయసుతో సంబంధం లేకుండా ప్రతిసారి రెన్యువల్? చేసే సమయంలో వైద్యుడు ధ్రువీకరించిన సర్టిఫికేట్? సమర్పించాల్సి ఉంటుంది. ఈ ధ్రువీకరణ పత్రం లేకుంటే రెన్యువల్? ఆలస్యంతో పాటు కొన్నిసార్లు రిజెక్ట్ కూడా అవుతుంది.

# పడింది మొదటి బిల్లు

## అధికారి అడిగింది రూ.15 వేలు



**టి మీడియా, సెప్టెంబర్ 16, కోరుట్ల :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. ఉదాహరణకు చూస్తే జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మొత్తం 502 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో 324 నిర్మాణాలు చేపట్టడానికి సంబంధిత అధికారులు మార్కింగ్ ఇచ్చారు. ఈ నిర్మాణాలు వేగంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవడానికి 33 వార్డులకు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పలువురు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం విడతల వారీగా నగదు జమ చేస్తుంది.

**15 వేలు వసూలు**

మూడు రోజుల క్రితం కోరుట్ల పట్టణంలోని 21వ వార్డులో ఓ ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు ఖాతాలో నగదు జమ కావడంతో వారి వద్ద నుంచి మున్సిపల్? వార్డు ఆఫీసర్? రూ.15 వేలు వసూలు చేశాడు. ఈ విషయం వేగంగా బయటకు తెలియడంతో సదరు వార్డు అధికారి వెంటనే ఆ నగదును మళ్లీ తిరిగి ఆ లబ్ధిదారుకు ఇచ్చాడు. మున్సిపల్ ఉన్నతాధికారులు వెంటనే ఈ రూ.15 వేల వసూలు ఘటనపై విచారణ చేపట్టారు.సదరు వార్డు ఆఫీసర్ నగదు తీసుకున్న విషయం నిజమేనని తేలింది. అయితే ఆ మొత్తం తనకు వ్యక్తిగత అవసరాల వల్ల చేబదులుగా తీసుకున్నానని చెప్పాడని తెలిసింది. దీనిపై కమిషనర్ రవీందర్‌ను 'ఈటీవీ భారత్'? వివరణ కోరగా వార్డు అధికారికి షోకాజ్? నోటీసులు జారీ చేశామని అంతే కాకుండా విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తదుపరి వారి ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

**మరికొన్ని సంఘటనలు**

కోరుట్ల మండలంలోని ఓ గ్రామంలో ఇళ్ల లబ్ధిదారుల వద్ద నుంచి రూ.10 వేలను కొంతమంది రాజకీయ నాయకులు వసూలు చేసినట్లు తెలిసింది.కొన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం మేస్త్రీలతో బేరం కుదుర్చుకొని వారి వద్ద నుంచి అక్రమంగా కమిషన్ వసూలు చేస్తున్నారని సమాచారం.

**ఇసుక, మట్టి పేరిట**

రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఉపయోగించే ఇసుక, మట్టి సరఫరా పేరిట అక్రమ దందా జోరుగా సాగుతోంది. ఇసుకను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాగులు, వంకల్లో విచ్చలవిడిగా పెద్ద పెద్ద జేసీబీ యంత్రాలు, కూలీలను ఏర్పాటు చేయించి మరి తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇళ్ల లబ్ధిదారులు గుర్తించిన ఇసుక రీచ్‌లకు వెళ్లి తెచ్చుకునే వీలు లేకపోవడంతో అక్కడి స్థానిక ఇసుక వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.మరోవైపు అక్రమార్కులు సహజ సిద్ధమైన గుట్టలు, కొండలను తవ్వి మట్టిని నిర్మాణాల కోసం తరలిస్తున్నారు. ఒక్కో మట్టి ట్రాక్టర్? ట్రిప్పుకు రూ.1200 నుంచి 1500 వరకు లబ్ధిదారుల వద్ద నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇసుక, మట్టి తవ్వకాలపై సంబంధించి అధికారులు చర్యలు తీసుకుని లబ్ధిదారులకు అందేలా చేయాలని పలువురు కోరుతున్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలను, సందేహాలను నివృత్తి చేయడానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ 1800 599 టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనికి సమాచారం ఇచ్చిన వెంటనే అధికారులు పరిష్కరిస్తారు. ఈ నంబరు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుంది.



## అధికారికంగా విమోచనదినాన్ని లేదు

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ

**టీ మీడియా సెప్టెంబర్ 16 వనపర్తి బ్యూరో :**
సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.పత్రికేయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఆగస్టు 15 . అధికారిక విమోచన దినోత్సవానికి భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పట్నవిస్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొంటున్నారని తెలియజేశారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా కోశాధికారి వందారు కుమారస్వామి బండారు కుమారస్వామి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురికి ఇందిరమ్మ తొలివిడత బిల్లులు

**టీ మీడియా ,సెప్టెంబరు16, పెబ్బేరు:**



మంగళవారంతొమాలపల్లి లోఇందిరమ్మ ఇంటి మొదటి విడత బిల్లు మంజూరు చేసినందుకు సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు పెబ్బేరు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇంటి మొదటి విడత లబ్ధిదారులు అంజనమ్మ బోయ పద్మావతి సందు వెంకటమ్మ ఈడిగ నీలమ్మ అలివేల ముష్టిగొల్ల పద్మమ్మ కి ప్రభుత్వ తరపున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లును అందుకున్నారు ఒక్కొక్క లబ్ధిదారునికి లక్ష రూపాయల చొప్పున ఏడు మందికి ఏడు లక్షలు మొదటి విడత మంజూరు కావడం జరిగింది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మాట్లాడుతూ వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇండ్లు లేని తనకు మొదటి విడతలో ఇల్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం అని నిజమైన నిరుపేదలకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యం ఇంటి లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుంటున్న తనకి మొదటి విడతగా లక్ష రూపాయలు బిల్లును అందుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తో పాటు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగన్న యాదవ్ కే రాముడు అశోక్ ఉమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీడన్ నుంచి వరంగల్‌దాకా

## అమ్మానాన్నల కోసం ఓ మహిళ అన్వేషణ



**టి మీడియా, సెప్టెంబర్ 16,వరంగల్ :**
చిన్నతనంలోనే తల్లి మరణించింది. కొన్నాళ్లకు తండ్రి కూడా దూరమయ్యాడు. పసితనంలోనే తల్లిదండ్రులకు దూరమై అనాథగా మిగిలిన చిన్నారి, పెరిగి పెద్దయ్యాక తన తల్లిదండ్రులను వెతుక్కుంటూ స్వీడన్? నుంచి వరంగల్?దాకా వచ్చింది.37 సంవత్సరాల క్రితం దత్తతపై స్వీడన్? వెళ్లిన మూడేళ్ల బాలిక, నేడు తన తల్లిదండ్రులను కలుసుకోవాలని అన్వేషణ ప్రారంభించింది. తనకు తెలిసిన అరకొర వివరాలతో హైదరాబాద్?కు వచ్చింది. ఇక్కడే ఉండి వారి కోసం అధ్యయనం ప్రారంభించింది. ఎట్టకేలకు తన సొంతూరు వరంగల్? అని తెలుసుకుని అక్కడికి చేరుకుంది.

**నిజాం కళాశాల తోటమాలిగా చేరిన తండ్రి**

పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్?కు చెందిన బి.రాజ్?కుమార్ తన కుమార్తె సంధ్యారాణి (3)ని తీసుకుని హైదరాబాద్?కు వలస వెళ్లాడు. అక్కడ నిజాం కళాశాల తోటమాలిగా పనిలో చేరాడు. అక్కడే పని చేస్తున్న ప్రేమ్?నగర్?కు చెందిన రామయ్యతో పరిచయం ఏర్పడింది. ఇద్దరిది ఒకే సామాజిక వర్గం కావడంతో వారు బాగా దగ్గరయ్యారు. ఈ క్రమంలోనే రామయ్య తన మరదలితో వివాహం చేస్తానని అడగ్గా, తనకు అప్పటికే పెళ్లయి భార్య చనిపోయిందని, మూడేళ్ల కుమార్తె కూడా ఉందని రాజ్?కుమార్? తెలిపాడు.

**రెండో వివాహం జరిగిన మూడు నెలల తర్వాత :**

అయినా సరే కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో రామయ్య మరదలిని రాజ్?కుమార్?కు ఇచ్చి వివాహం జరిపించాడు. మూడు నెలలు గడిచిన తర్వాత ఏం జరిగిందో తెలీదు రాజ్?కుమార్ కుమార్తె సంధ్యను విజయనగర్? కాలనీలోని సేవా సమాజం బాలికల అనాథాశ్రమంలో చేర్పించాడు. రెండో భార్యకు చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడు. ఇప్పటికీ తన జాడలేదు.

**స్వీడన్‌కు చెందిన దంపతుల దత్తత**


సంధ్య అనాథాశ్రమంలో ఉండటంతో ఒక రోజు సంతానం లేని స్వీడన్?కు చెందిన లిండ్?గ్రెన్? దంపతులు ఆమెను దత్తత తీసుకున్నారు. తమతోనే ఆమెను స్వీడన్? తీసుకు వెళ్లారు. తరువాత సంధ్యారాణికి ఊహ తెలిసినప్పటి నుంచి తన తల్లిదండ్రులను ఎలాగైనా కలుసుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించింది. ఉన్నత చదువుల కోసం ఆమె యూకే వెళ్లింది. అక్కడ ఆమె స్నేహితుల సలహాతో 2009లో హైదరాబాద్? వచ్చింది. తనను దత్తతనిచ్చిన అనాథాశ్రమనానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకుంది.

**పుణెలోని అడాప్టీ రైట్స్ కౌన్సిల్ సాయంతో**

అనాథ పిల్లలకు సహాయపడుతున్న పుణెలోని అడాప్టీ రైట్స్ కౌన్సిల్ సాయాన్ని కోరింది. వారి సహకారంతో రెండు రోజుల క్రితం హైదరాబాద్?కు చేరుకున్నారు. రాజ్?కుమార్?కు రెండో వివాహం చేసిన రామయ్యతో వారు మాట్లాడగా, ఆమె తండ్రిది వరంగల్ అని చెప్పాడు. దీంతో ఈ నెల 14న వరంగల్?కు వచ్చిన సంధ్యారాణి స్థానిక శివనగర్?లోని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ నివాసంలో ఉంటూ తన తల్లిదండ్రుల కోసం ఆరా తీస్తున్నారు. స్వీడన్ భాషలో మాట్లాడుతున్న సంధ్యారాణికి సాయం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అర్ధరాత్రి విద్యార్థులపై దాడి

**టీ మీడియా, సెప్టెంబర్ 16 ,దేవరకద్ర:**



మహబూబ్ నగర్ జిల్లాదేవరకద్ర మండల కేంద్రంలోని చిన్నచింతకుంట మండలనికి సంబంధించిన మహాత్మ జ్యోతిరావు బాపూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో 9వ, తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఉపాధ్యాయులకు తోటి విద్యార్థుల విద్యార్థుల గురించి చాడీలు చెబుతున్నారని అనుమానంతో అదే తరగతికి చెందిన 20 మంది విద్యార్థులు ఆ నలుగురు విద్యార్థులపై దారుణంగా దాడి చేసి గాయపరిచారు. గాయపడిన విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 12 గంటల సమయంలో తలుపులు మూసి లేట్లు ఆర్పీ విపరీతంగా దాడి చేసారు, మళ్లీ ఆదివారం రాత్రి కూడా అదేవిధంగా పై మళ్లీ దాడి చేశారు. ఎవరికైనా చెబితే ఎక్కువ కొడతామని బెదిరించడంతో గాయపడిన విద్యార్థులు విషయం ఎవరికీ చెప్పకుండా దాచారు, ఆ విషయాన్ని వంట మనిషి ద్వారా పాఠశాల ప్రిన్సిపాల్ కు తెలపడంతో గాయపడిన గాయపడిన విద్యార్థులను అడగగా ఆ విద్యార్థులు జరిగిన సంఘటన చెప్పినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ జరిగిన సంఘటనను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపగా గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ దగ్గరకు చేరుకొని దాడి చేసిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలిపామని విద్యార్థులపై తగు చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ వెంకటేష్ తెలిపారు.

## పీడిస్తున్న రేవిన్యు సిబ్బంది

- ఆర్ఐ సాహత్ రూ.15 వేలు డిమాండ్

**టీ మీడియా, సెప్టెంబర్ 16 ,దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం బస్వాయిపల్లిలో తన తాత పేరిట ఉన్న 1.28 ఎకరాల ఇనాం భూమిని తన పేరుపై మార్చుకునేందుకు దేవరకద్ర తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న ఆటోడ్రైవర్ శంకర్.ఆర్డీవో కార్యాలయానికి ఆన్‌లైన్‌లో దస్త్రం వెళ్లగా ఆఫ్‌లైన్‌లో తమకు రాలేదని చెప్పిన సిబ్బంది ఆర్ఐ సాహత్ రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తనవద్ద అంతలేదని రూ.5 వేలు ఇచ్చానని, మిగిలినవి ఇస్తేనే దస్త్రం కదులుతుందని ఆర్ ఐ చెప్పారని, దీంతో మనస్తాపానికి గురై శంకర్ తన ఆటోపై పెట్రోలు పోసి తన భార్య జ్యోతి, ముగ్గురు కుమార్తెలతో పాటు తనపై పెట్రోలు పోసుకునేందుకు యత్నిస్తుండగా, ఆటోకు నిప్పంటుకోగా కొద్దిగా కాలిన ఆటో డ్రైవర్ శంకర్ చేతులు. లంచం కోసం రెవెన్యూ అధికారుల వేధింపుల వల్లనే భార్యాపిల్లలతో సహా ఆటో డ్రైవర్ శంకర్ ఆత్మహత్యయత్నం చేసుకున్నానని చెప్పాడు.



## మాజీ ఎమ్మెల్యే వర్ధంతి


- నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక

**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో :**
మంగళవారం ఉదయం కొత్తకోటలోని అయ్యప్ప చౌరస్తాలో ఆయన విగ్రహానికి ఆయన తమ్ముడు పొగాకు విశ్వేశ్వర్ వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ వనపర్తి అసెంబ్లీ ఏర్పడిన నాటినుండి ఎమ్మెల్యేలలో మొట్టమొదటిసారి బీసీ ఎమ్మెల్యే లాగా వనపర్తి లో గెలిచిన ఘనత అయ్యప్ప గారిదని వారి దారిలో జయరాములు , డాక్టర్ బాలకృష్ణయ్య మాత్రమే బీసీ ఎమ్మెల్యేలుగా గెలిచారని కనుక వీరి మార్గంలో బీ.సీ లంతా ఏకమై రాబోవు ఎలక్షన్లలో బీసీ ఎమ్మెల్యేలు కావాలని ఆకాంక్షిస్తున్నాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని పొగాకు అయ్యప్ప విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రారంభించిన రెండేళ్లలోపే...

- అయోధ్య విమానాశ్రయంలో లీకేజీ

**టీ మీడియా,సెప్టెంబర్ 16,అయోధ్య :**



దేశంలోని విమానాశ్రయాల్లో నాసిరకం నిర్మాణాలపై ఆందోళన వ్యక్తమవుతున్నాయి. గతేడాది వర్షాకాల సమయంలో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. దేశ రాజధాని ఢిల్లీ ఎయిర్‌పోర్టుతో సహా బీజేపీ పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, గుజరాత్‌లోని రాజ్‌కోట్, యూపీలోని లక్నో విమాశ్రయాల్లో పైకప్పులు కూలడం, వర్షాలకు నీళ్ల లీకేజీ వంటి ఘటనలు జరిగాయి. తాజాగా అయోధ్య ఎయిర్‌పోర్ట్ సోమవారం అయోధ్య లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ %ణ-1, ణ%-2 పైకప్పుల నుంచి నీరు లీకైంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించి రెండేళ్లు కూడా కాకముందే సమస్య తలెత్తడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , యూపీ సీఎం యోగి కలల ప్రాజెక్టులో భాగమైన ఈ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి రూ.1,450 కోట్లు ఖర్చు చేశారు. దీన్ని 2023, డిసెంబర్ 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. అప్పట్లో దీన్ని అధునాతన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించినట్లు తెలిపారు.ఇంత తక్కువ సమయంలో ఇంత మెరుగైన విమానాశ్రయం దేశంలో ఎక్కడా నిర్మించలేదని నిర్మాణ సంస్థలు కూడా పేర్కొన్నాయి. అయోధ్యకు వచ్చే ప్రయాణికులు, భక్తులు ఓ ప్రత్యేకమైన అనుభవాన్ని పొందుతారని కితాబిచ్చారు. అయితే, నిర్మాణం జరిగిన రెండేళ్లలోనే ఇలా నీరు లీకవడం నిర్మాణ పనుల నాణ్యతపై ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. బీజేపీ ప్రభుత్వంపై విపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రంలో పదేండ్ల మోదీ ప్రభుత్వ అవినీతి, నిర్లక్ష్యం వల్లే నాసిరకంగా మౌలిక సదుపాయాలు కూలిపోతున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

## విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

**టీ మీడియా, సెప్టెంబర్ 16,మేడ్చల్:**



గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగులో నెల 17 బుధవారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా విశ్వకర్మ సంఘం సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ విశ్వకర్మ భగవాన్ కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంగయ్య, వినోద్, బ్రహ్మాచారి, పద్మాచారి, యాదయ్య చారి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా ,సెప్టెంబర్ 16, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభమయ్యాయి. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, మండలంలో గల స్కూళ్లలో గల క్రీడాకారుల నైపుణ్యం ఈ ఎస్ జి ఎఫ్ క్రీడలలో బయటపడుతుందని, జిల్లాస్థాయి క్రీడలు ఆడాలంటే ఇక్కడ నైపుణ్యం సాధించి జిల్లాస్థాయిలో వెళ్తారని మంగళవారం మండల స్థాయి క్రీడలను మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఆటలో నైపుణ్యత ప్రదర్శించి జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు నియోజకవర్గ నాయకులు తులసిరాజు మండల విద్యాధికారి బాలరాజు, ఫిజికల్ డైరెక్టర్ వెంకట సంతోష, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించిన ఎంఐఎం

**టీ మీడియా ,సెప్టెంబరు 16 ,పెబ్బేరు :**



మంగళవారంపెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన గుర్రం రాజు గత ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి శస్త్ర చికిత్స చేసుకోగా వాటి సంబంధిత బిల్లులను సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60000 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించి వారి నివాసం వద్దకి స్వయంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందించిన ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ ఈ సందర్భంగా లబ్ధిదారులు అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ ఓవైసీ ని ఎం ఎల్ సి రియాజ్ ఉల్ హసన్ ఎఫ్ఎండి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఏం డి అఫ్రోజ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల ఉప అధ్యక్షుడు జకీర్ జనరల్ సెక్రెటరీ అమెర్ జాయింట్ సెక్రటరీ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా కష్టాలకు బాధ్యత కేంద్రానిదే : సిపిఐ

**టీ మీడియా ,సెప్టెంబర్ 16 ,గోపాల్పేట్ :**
రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ విమర్శించారు. యూరియా సరఫరా లో పాలకుల వైఫల్యాన్ని నిరసిస్తూ గోపాల్పేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. తాసిల్దార్ పాండుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్రానికి కేటాయించిన యూరియాను కేంద్రం సకాలంలో సరఫరా చేసి ఉంటే కష్టాలు వచ్చేవి కావన్నారు. పనులు వదులుకొని బస్తా యూరియా కోసం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు పడిగా పలికాస్తున్నారని, దొరకక నిరాశతో వెళ్ళిపోతున్నారన్నారు. వరిపైర్లు పొట్ట కొరకు దశకు వస్తున్నాయని యూరియా వేయకుంటే దిగుబడి తగ్గుతుందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పానగల్ పి ఎస్ సి ఎస్ లో ఆరవ తేదీన పేర్లు నమోదు చేసుకున్న వారికి 15వ తేదీన యూరియా ఇచ్చారన్నారు. గోపాల్పేటలో నాలుగైదు రోజుల నుంచి తిరుగుతున్న యూరియా దొరకటం లేదని రైతుల చెపుతున్నారన్నారు. గోపాల్పేట, గణపురం, ఆత్మకూరు, పానగల్ తదితర మండలాల్లో ఆందోళనలు జరిగాయి అన్నారు. యూరియాను పిఎసిఎస్ ల వద్దనే కాకుండా రైతు వేదికల వద్ద గ్రామాల్లోప్రవేట్ డీలర్ల ద్వారా అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేయించాలన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె.చంద్రయ్య,శ్రీరామ్, కృష్ణవేణి, జయమ్మ, గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతయ్య, మండల సహాయ కార్యదర్శి కురుమూర్తి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరిస్తా

- ఉప కమిషనర్ నరసింహ

**టీ మీడియా, సెప్టెంబర్ 16, మేడ్చల్:**



ప్రజావాణిలో పారిశుధ్య పనులు,మట్టి దిబ్బలు పలు రకాల సమస్యలపై కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కార్యాలయంలో సోమవారం నిరసన తెలిపిన నేపథ్యంలో ఉప కమిషనర్ మంగళవారం ఉదయం ఎస్సార్ నాయక్ నగర్ విచ్చేసి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని వారి అధికారులకు ఆదేశించి త్వరగా ఈ యొక్క సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. అయితే వారు చెప్పినట్టుగానే పనులు ప్రారంభించి సమస్యలు లేకుండా చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. రాబోయేది వర్షాకాలం కాబట్టి ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు ఎంటమాలజీ సమస్యలు రాకుండా చేయాలని ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేష చారి సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ కమిషనర్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవాన్ జిలాని , చిట్యాల శివ కుమార్ కాలనీ పెద్దలు పిన్నమనేని వెంకటేశ్వరరావు , సదానంద చారి , కిషోర్ , సింహాచలం, సోమేశ్వరరావు, వల్లూరు ప్రసాద్ నూకరాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2 కోట్ల నగదు, ఖరీదైన ఓపెన్ ప్లాట్లు

- విద్యుత్‌శాఖ ఏడీఈని అరెస్టు చేసిన ఏసీబీ
- రిమాండ్ విధించిన కోర్టు




**టి మీడియా, సెప్టెంబర్ 16, హైదరాబాద్ బ్యూరో :** అవినీతి నిరోధక శాఖ వలకు మంగళవారం భారీ తిమింగళం చిక్కింది. హైదరాబాద్‌లో విద్యుత్‌శాఖ ఏడీఈ అంబేద్కర్?ను ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. వైద్య పరీక్షల అనంతరం రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. శేరిలింగంపల్లిలో ఇళ్లు, గచ్చిబౌలిలో 5 అంతస్తుల భవనం, హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో 6 ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు, 2 కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లు, వ్యవసాయ భూములను గుర్తించారు.తెలంగాణ విద్యుత్ శాఖలో ఏడీఈ అంబేద్కర్ బంధువు సతీష్ నివాసంలో ఇంట్లో ఏసీబీ అధికారులు రూ.2 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏడీఈగా పనిచేస్తున్న అంబేద్కర్?పై ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అంబేద్కర్? కొండాపూర్‌లోని మేఘన లేక్ వ్యూ అపార్ట్‌మెంట్‌లోని మూడో అంతస్తులో ఉంటున్నాడు. ఈయనపై అనేక అవినీతి ఆరోపణలున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. తమకు అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన ఏసీబీ కేసు నమోదు చేసి సోదాలు చేపట్టింది.

**వందల కోట్లు కూడబెట్టారని ఫిర్యాదులు**

ఏడీఈ అంబేద్కర్ భారీగానే వందల కోట్ల ఆస్తులు కూడగట్టినట్లు ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ఇబ్రహీంబాగ్ ఏడీఈగా పనిచేస్తున్న అంబేద్కర్ నివాసంలో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగాయి. ప్రధానంగా అవినీతి, ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై ఈ సోదాలు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాల్లోని ఆయన బంధువులు, కుటుంబసభ్యులు, స్నేహితుల నివాసాల్లో మొత్తం 12 చోట్ల సోదాలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.

**గచ్చిబౌలిలో ఖరీదైన భవనం**

హైదరాబాద్?లో ప్రధాన ప్రాంతాల్లో 6 ఇళ్లు, 3 ప్లాట్లు, గచ్చిబౌలిలో ఖరీదైన భవనం, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమి, 2 కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లు, హైదరాబాద్? శివారులో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం (ఫార్మ్?హౌస్?) గుర్తించినట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఈటీవీ భారత్?కు తెలిపారు.



**రాత్రి వరకూ సోదాలు**

ఈ సోదాల్లో మరిన్ని ఆస్తులకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. ఏసీబీ అంబేద్కర్ ఇళ్లు, ఆయన బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్లలో మమ్మరంగా సోదాలు చేసింది. అయితే విద్యుత్ శాఖలో అవినీతి అధికారి వ్యవహారం బట్టబయలు కావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. అంబేద్కర్? ఆస్తులపై సోదాలు ముగిసిన అనంతరం ఆయనను అరెస్టు చేసింది. కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించింది.

# ఇసుక కోసం వెళ్లి ఇరుక్కుపోయారు

- పదిమందిని రక్షించిన స్థానికులు



**టీ మీడియా,సెప్టెంబర్16, సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో మానేరు వాగులో చిక్కుకున్న పదిమందిని అక్కడి స్థానికులు చాకచక్యంగా వ్యవహరించి రక్షించారు. గట్టెపల్లి గ్రామానికి చెందిన పది మంది ఇసుక లేబర్?లు ఇవాళ తెల్లవారుజామున మానేరు వాగులో ఇసుక తవ్వడం కోసమని ఐదు ట్రాక్టర్లతో వెళ్లారు. ఈ క్రమంలో ఎగువన కురుస్తున్న వర్షాలతో మానేరు వాగులో ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దీంతో వాగులో ట్రాక్టర్లతో పాటు పది మంది వరద నీటిలో చిక్కుకుపోయారు.వారి అరుపులు, కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని పెద్ద పెద్ద తాళ్ల సాయంతో వారిని సురక్షితంగా రక్షించారు. అలాగే సుల్తానాబాద్ పోలీసులు సైతం ఘటనా స్థలానికి చేరుకుని 10 మంది గ్రామస్థులను, ట్రాక్టర్లను ఒడ్డుకు చేర్చారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రవణ్? బృందం స్థానికులతో కలిసి తాళ్ల సాయంతో 10 మందిని రక్షించడంలో కీలకంగా వ్యవహరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే ట్రాక్టర్లు మాత్రం వాగులోనే ఒడ్డున ఉండిపోయాయి. మానేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఎవరు వాగులోకి వెళ్లే పనులు పెట్టుకోవద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

ఉమ్మడి కరీంనగర్‌లోనేమానేరు నది భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన గోదావరి నదికి ఉపనది. సిరిసిల్ల డివిజన్ గంభీరావుపేట్ వద్ద ఈ నదిపై ఎగువ మానేరు డ్యామ్, సిరిసిల్లకు దగ్గరలో మిడ్? మానేరు డ్యామ రిజర్వాయర్?లను నిర్మించారు. కరీంనగర్ పట్టణం సమీపంలో లోయర్? మానేరు డ్యామ్ ఉంటుంది. ఎల్?ఎమ్?డీ తర్వాత మానేరు నది గోదావరిలో కలుస్తుంది. దిగువ మానేరు డ్యామ్ కరీంనగర్ పట్టణంలోని ప్రజలకు తాగునీటిని అందిస్తుంది. అంతే కాకుండా 4 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందిస్తూ మత్స్య పరిశ్రమకూ ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఈ నదిపై కరీంనగర్?లో ఆకట్టుకునేలా కేబుల్ బ్రిడ్జిని నిర్మించారు.మానేరు వాగులో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో నీటి పారుదల శాఖ అధికారులు ఎల్ఎండీ జలాశయం నుంచి ఆరు గేట్ల ద్వారా సోమవారం రాత్రి దిగువకు నీటిని వదిలారు. అక్కడినుంచి మిడ్?మానేరుకు వస్తాయి. మిడ్?మానేరు రిజర్వాయర్? నుంచి పంప్?హౌస్? ద్వారా నీరు అనంతసాగర్? రిజర్వాయర్?కు అక్కడి నుంచి రంగనాయకసాగర్?లోకి ఎత్తి పోస్తారు. ఉమ్మడి మెదక్? జిల్లాలో ఉన్న మల్లన్నసాగర్?. కాళేశ్వరం ప్రాజెక్టులోనే అతిపెద్ద 50 టీఎంసీల సామర్థ్యం కలిగి ఉంది. రంగనాయక సాగర్?లో నుంచి మల్లన్న సాగర్?కు అక్కడి నుంచి కొండపోచమ్మ సాగర్?కు గోదావరి జలాలు చేరుతాయి.

# దేశంలో భారీగా పెండింగ్ కేసులు

- మద్రాసు హైకోర్టులోనే 3లక్షలకు పైగా



**టి మీడియా, సెప్టెంబర్ 16,ఢిల్లీ బ్యూరో :** దేశవ్యాప్తంగా పెండింగ్? కేసుల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. 2024 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న 25 హైకోర్టుల్లో మొత్తం 360 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో అలహాబాద్ హైకోర్టులోనే అత్యధికంగా 78 ఖాళీలు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అయితే మేఘాలయ, త్రిపుర హైకోర్టుల్లో మాత్రం ఖాళీలు లేవని గణాంకాలు నివేదించాయి.ఒక్క మద్రాసు హైకోర్టులో దాదాపు 3 లక్షల 68వేల 610 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇందులో 32 శాతం కేసులు కేవలం ప్రధాన న్యాయమూర్తి బెంచ్?లో ఉండడం గమనార్హం. 2025 మే నెలలో మద్రాస్ హైకోర్టుకు చెందిన ఐదుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేశారు. దీంతో పెండింగ్ కేసుల సంఖ్య మరింత పెరిగిందని అధికార గణాంకాలు చెబుతున్నాయి.

**నెలలోనే ఐదుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ**

జస్టిస్? ఆర్. హేమలత మే 1న, జస్టిస్? ఎస్.ఎస్. సుందర్ మే 2న, జస్టిస్? ఎ.ఎ. నక్కీరన్ మే 9న, జస్టిస్? వీ. భవానీ సుబ్బారాయన్ మే 16, జస్టిస్? వీ. శివానందం మే 31న పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత జూన్?, జులైలో మరో నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేశారు. అందులో జస్టిస్? టీకా రామన్? జూన్ 8న, జస్టిస్ ఎలంగోవన్ గణేశన్ జూన్ 4న, జస్టిస్ సతీశ్? కుమార్ సుకుమార్ గ్రూప్ జులై 17, జస్టిస్ ఆర్. సుబ్రమణియన్ జులై 24 పదవీ విరమణ చేశారు. చివరిగా జస్టిస్? ఎం. సుందర్ మేఘాలయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఫలితంగా ప్రస్తుతం మద్రాస్ హైకోర్టులో కేవలం 55 మంది న్యాయమూర్తులు మాత్రమే విధుల్లో ఉన్నారు. మద్రాస్ హైకోర్టులో మొత్తం 75 పోస్టులు ఉండగా సుమారు 20 న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని నివేదికలు తెలిపాయి. ఇలా తక్కువ మంది న్యాయమూర్తులు ఎక్కువ కేసులను విచారించాల్సి రావడంతోనే కేసులు పేరుకుపోయినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

**పెండింగ్?లో ఉన్న కేసు వివరాలు ఇలా**

మరోవైపు మద్రాసు హైకోర్టులో దాదాపు 3 లక్షల 23వేల 410 సివిల్? కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో 2 లక్షల 20 వేల 241 కేసులు గత ఏడాది నుంచే పెండింగ్‌లో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక క్రిమినల్ కేసుల విషయానికి వస్తే ప్రస్తుతం 40 వేల 300 కేసులు పెండింగ్‌లో ఉండగా, అందులో 30 వేల 813 కేసులు గత సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఇక 88 వేల 129 సివిల్? కేసులు, 4 వేల 786 క్రిమినల్ కేసులు 10 సంవత్సరాలకు పైగా పెండింగ్?లో ఉన్నట్లు గణాంకలు చెబుతున్నాయి. మరో 53,447 సివిల్? కేసులు, 11 వేల 769 క్రిమినల్ కేసులు ఐదు నుంచి పది సంవత్సరాలుగా పెండింగ్?లో ఉన్నాయని పేర్కొన్నాయి. 24 వేల 720 సివిల్? కేసులు, 4 వేల 897 క్రిమినల్? కేసులు మూడు నుంచి 5 సంవత్సరాలుగా పెండింగ్?లో ఉన్నాయని నివేదికలు వెల్లడించాయి.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి




**టీ మీడియా,సెప్టెంబర్ 16,ఎండపల్లి:** మండల కేంద్రంలో ని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమంలో, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకుమంగళవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ చేతుల మీదుగా మండల కేంద్రంలో65 సిఎంఆర్ఎఫ్ చెక్కులు20లక్షల 46,వేల రూపాయలు ఉమ్మడి మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండెటి గోపిక జితేందర్ రెడ్డి ఎండపెల్లి తహసిల్దార్ అనిల్ కుమార్,ఎంపీడీవో నరేష్ కుమార్,వెలగటూర్ ఎంపీడీవో,ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కోటిలింగాల చైర్మన్ రమేష్ ఏఎంసి డైరెక్టర్లు పోలో శ్రీనివాస్ మైపాల్ రెడ్డి ప్రవీణ్ ఆలయ కమిటీ డైరెక్టర్లు గుమ్ముల వెంకటేష్ శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల విజయ్ సోమిశెట్టి రమేష్ మన్నె జితేందర్ వెంకటస్వామి సందీప్ రెడ్డి ఉదయ్ బాలసాని మల్లేశం గౌడ్ పడిదం మొగిలి మహేష్ లింగ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లు డిపో పై నార్కోటిక్ దాడులు .



**టీ మీడియా,సెప్టెంబర్16,వినాయక్ నగర్:** నిజామాబాద్ మండల పరిధిలోని ఓ గ్రామంలో నిర్వహిస్తున్న కళు డిపోలో మత్తు పదార్థం ఉన్నట్లుగా సమాచారం అందడంతో నార్కోటిక్ ప్రత్యేక బృందం దాడులు నిర్వహించారు. నార్కోటిక్ సిఐ ఆధ్వర్యంలో రూరల్ పోలీసు టీం కలిసి నిజామాబాద్ మండల పరిధిలోని గుండారం కల్లు డిపో పై మంగళవారం ఉదయం దాడి చేశారు. కల్లు డిపోలో తనిఖీలు చేయగా కృత్రిమ కల్లు తయారు చేసేందుకు వినియోగించే మత్తు పదార్థం (ఆల్ ఫ్రాక్ జోలం) ఉన్నట్లు దాడిలో గుర్తించారు.దాడిలో రూ.3.60 లక్షల విలువచేసే ,600 గ్రాములు అల్ఫ్రా జోలం సీజ్ చేశారు. కల్లు డిపో రమేష్ గౌడ్ తో పాటు అందులో పని చేసే అశోక్ ను నార్కోటిక్ టీం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సీజ్ చేసిన మత్తుపదార్థంతో పాటు డిపో నిర్వాహకులైన ఇద్దరిని నిజామాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి..

-రాకపోకలు నిలిపివేత



**టీ మీడియా,సెప్టెంబర్16,రెంజల్ :** నిజామాబాద్ జిల్లా రెంజర్ల మండలంలోని కందకుర్తి గ్రామ శివారులో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. పొరుగున గల మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, వాగులు, పొంగిపొర్లుతున్నాయి. పెద్ద మొత్తంలో నీరు గోదావరి నదిలోకి ప్రవేశిస్తుంది.మూడు నదులైన హరిద్ర, మంజీరా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తెలంగాణ -మహారాష్ట్ర సరిహద్దులోని కందకుర్తి గోదావరి నదిపై నిర్మించిన వంతెనకు తాకుతూ వరద నీటి ప్రవాహం వేగంగా పెరుగుతుంది. గోదావరి నదికి వెళ్లే విఐపి పుష్కర ఘాట్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రానున్న రోజుల్లో మరింత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు నది ప్రాంతాలకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు.

# తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

- ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు



**టీ మీడియా, సెప్టెంబర్ 16,తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలక మండలి సమావేశంలో తీర్మానం చేశామన్నారు.మంగళవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల వేళ.. వాహన సేవను తిలకించెందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పాలక మండలి నియమించిన తర్వాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు వారికీ పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అదే రోజు.. 2026 క్యాలెండరు, డైరీలను ఆయన ఆవిష్కరిస్తారని చెప్పారు. ఇక సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం యాత్రి సముదాయాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.ఇక ఇస్రో సౌజన్యంతో క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అలాగే తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణను అత్యంత సుందరంగా చేపడుతున్నట్లు వివరించారు. గరుడ సేవ రోజు.. మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.ఈ బ్రహ్మోత్సవాలకు ఐదు వేల మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. బ్రహ్మోత్సవాలు జరిగే 10 రోజులు.. సిఫార్సు లేఖలను అనుమతించబోమన్నారు. ఆ రోజుల్లో ఈ లేఖలను రద్దు చేశామని చెప్పారు. దాదాపు 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్‌గా పెట్టుకున్నామన్నారు. తిరుపతిలో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఎల్ఈడి స్క్రీన్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇక శ్రీవారి మెట్టు దారిలో 24 గంటలు భక్తులను అనుమతిస్తామని స్పష్టం చేశారు. ముంబాయికీ చెందిన వారితో శ్రీవారి బ్రహ్మో త్సవాలను చిత్రికరిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో కర్ణాటకలో 7ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అనంతవరంలోని శ్రీవారి ఆలయంలో రూ. 7.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు దళిత వాడల్లో రూ. 10 నుంచి రూ. 20 లక్షల నిధులతో 1000 ఆలయాలు నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

# నూతన రైల్వే లైన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ట్రైన్

- పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు
- నెరవేరనున్న ఆరున్నర దశాబ్దాల కల



**టి మీడియా, సెప్టెంబర్ 16, వికారాబాద్ :** ఏదైనా ప్రాంతం అభివృద్ధి సాధించాలంటే అక్కడ రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలో తక్కువ ఖర్చుతో రవాణా అనగానే మనకు ముందుగా గుర్తుకువచ్చేది భారతీయ రైల్వే. దేశంలోని సుదూర ప్రాంతాలను సైతం తక్కువ ఖర్చుతో చుట్టిరావచ్చు. ప్రయాణాలకే కాకుండా కార్గో రవాణాలోనూ రైల్వే ముఖ్య పాత్ర పోషిస్తుంది.రైల్వేలైన్? నిర్మించి వికారాబాద్ జిల్లా వాసుల కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. దీంతో వెనుకబడిన వికారాబాద్?, కొడంగల్ ప్రాంత ప్రజల ఆశలు చిగురిస్తున్నాయి. వికారాబాద్? నుంచి నారాయణపేట జిల్లా కృష్ణా (కర్ణాటక సరిహద్దు) వరకు కొత్త రైల్వేలైన్? ప్రాజెక్టు ఎలైన్?మెంట్ మారడంతో కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సొంత నియోజకవర్గం కావడంతో సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

**దుద్యాల పారిశ్రామిక కారిడార్ కారణంగా**

తెలంగాణ ప్రభుత్వం దుద్యాల మండలంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాంత అభివృద్ధి, రావాణా సదుపాయాలు మెరుగుపరిచేందుకు రైల్వే లైన్? ఇక్కణ్నుంచి వెళ్లేలా ఎలైన్?మెంట్ మారుస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మండలంలో రోడ్ల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. తాజాగా రైల్వేలైన్? రానుండటంతో ఈ ప్రాంతంలోని రవాణా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందనుంది.

**లగచర్ల మీదుగానే రైల్వేలైన్?**

కొడంగల్ ప్రాంత యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో దుద్యాల మండలంలో పారిశ్రామికవాడ ఏర్పాటునకు ప్రభుత్వం నోటిఫికేషన్? జారీ చేసింది. దీనిలో భాగంగా 1,177.35 ఎకరాలు అవసరం కాగా, ఇప్పటికే 974 ఎకరాలు సేకరించింది. మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు మీదుగా ఈ రైల్వేలైన్? వెళ్లేలా అలైన్?మెంట్?ను మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ శాఖకు విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా వికారాబాద్, నస్కల్, పరిగి, కొడంగల్, మద్దూరు, అన్నాసాగర్, తుంకిమెట్ల, టేకుల్?కోడ్, బాలంపేట, మక్తల్ ప్రాంతాలను కలుపుతూ కర్ణాటకలోని కృష్ణా వరకు అలైన్?మెంట్ మారుస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది.

**ఆరున్నర దశాబ్దాల కల**

కొడంగల్ ప్రాంతంలోని వారు రైలులో ప్రయాణించాలంటే తాండూరుకు వెళ్లాలి, అదే పరిగి ప్రాంత ప్రజలు వికారాబాద్? వరకు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇకపై ఉన్న ఊళ్లమీదుగానే రైళ్లు వెళ్లనుండటంతో ఆయా ప్రాంతాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరున్నర దశాబ్దాల కల నెరవేరినట్లవుతుంది. ఇండస్ట్రియల్ కారిడార్?తో యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడేందుకు మార్గం సుగమం కానుంది. ఉద్యోగుల రాకపోకలకు రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

**ఎట్టి పరిస్థితుల్లో సాధించి తీరుతాం**

రైల్వేలైన్? నిర్మాణం జిల్లా ప్రజల చిరకాల వాంఛ దానిని ఎట్టి పరిస్థితుల్లో అయినా సాధించి తీరుతామని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్?రెడ్డి అన్నారు. రవాణా మార్గం మెరుగుపడితే పరిగి నియోజకవర్గం అభివృద్ధికి సోపానంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

# కృష్ణాలో జలాల వినియోగమే లక్ష్యం

- తెరపైకి కొత్త ప్రాజెక్టులు
- బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట వాదనలు



**టి మీడియా, సెప్టెంబర్ 16,హైదరాబాద్ బ్యూరో :** కృష్ణాలో మరిన్ని జలాల వినియోగమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకువెళ్తోంది. ఇందుకోసం తెరపైకి కొత్త ప్రాజెక్టులు తీసుకువచ్చి బేసిన్‌లో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉత్తర్వులు ఇవ్వనుంది. ఈ నెల 23 నుంచి బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట వాదనలు ప్రారంభం కానుండగా ఈలోగా సుమారు 294 టీఎంసీల కేటాయింపులపై ఉత్తర్వుల జారీకి అధికారులు కసరత్తు చేస్తున్నారు. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు ప్రభుత్వం వినిపించనున్న దృష్ట్యా నీటిపారుదల శాఖ సన్నాహాలు చేస్తోంది.

**కార్యరూపం దాల్చని ప్రాజెక్టులను ముందుకు**

గతంలో అధ్యయనం, సమగ్ర ప్రాజెక్టు నివేదిక డీపీఆర్?ల తయారీకి ఉత్తర్వులిచ్చి ముందడుగు పడని ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట తమ వాదనలకు బలం చేకూరేలా వినియోగంలో ఉన్న ప్రాజెక్టుల కింద అదనపు నీటి కేటాయింపులు, రిజర్వాయర్ల సామర్థ్యం పెంపు, కొత్తగా చేపట్టడానికి ఉత్తర్వులిచ్చి కార్యరూపం దాల్చని ప్రాజెక్టులను కదిలించాలని నిర్ణయించింది. ఈ నెల 23 నుంచి బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ఎదుట వాదనలు ప్రారంభం కానుండగా ఈలోగా సుమారు 294 టీఎంసీల కేటాయింపులపై ఉత్తర్వుల జారీకి కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్లు ఈ పనిలో నిమగ్నమై ఉన్నారు.

**భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని**

గత ప్రభుత్వం 2021లో జూన్ 24న ఇచ్చిన ఉత్తర్వుల్లో మార్పులు చేసి కృష్ణా బేసిన్‌లో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్తర్వులు జారీ కానున్నాయి. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో తీసుకొన్న నిర్ణయం మేరకు నీటిపారుదల శాఖ కసరత్తును ముమ్మరం చేసింది. గత, తాజా ప్రతిపాదనలతో కలిపి 904 టీఎంసీలు అవసరమని ట్రైబ్యునల్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వం ఉంచనుంది.గతంలో కొన్ని ప్రాజెక్టులకు ఇచ్చిన ఉత్తర్వులను సవరించడంతో పాటు తాజాగా జీవోలు ఇవ్వనున్న వాటిలో కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల, హైదరాబాద్ నీటి అవసరాలు జూరాల వరద కాలువ, కోయిల్‌కొండ-గండీడ్-దౌలతాబాద్ ఎత్తిపోతల, ఆకేరు, మున్నేరు ఆనకట్టలు ఉన్నాయి. శ్రీశైలం ఎడమగట్టు కాలువ కొనసాగింపు పథకాలున్నాయి. గతంలో ట్రైబ్యునల్‌కు ఇచ్చిన ప్రతిపాదనలు కొన్నిఉన్నా వాటి సామర్థ్యంలో మార్పులు జరగనున్నాయి.

**ఇప్పటికీ తాత్కాలిక ఏర్పాటే**

కృష్ణా బేసిన్‌లో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు 799.22 టీఎంసీలు అవసరమని సాంకేతిక నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను ప్రభుత్వం గతంలో బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్‌కు సమర్పించింది. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలలో తెలంగాణ 299 ఏపీ 512 టీఎంసీలు వాడుకొనేలా 2015లో జరిగిన తాత్కాలిక ఏర్పాటే కొనసాగుతోంది. ఇంతకుమించి నీటి అవసరాలను ట్రైబ్యునల్ దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది.బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ 2013లో ఇచ్చిన తీర్పులో 2,578 టీఎంసీల వరకు కేటాయింపులు చేసింది. ఈ తీర్పు ఇంకా నోటిఫై కాలేదు. బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులకు అదనంగా 448 టీఎంసీలను 3 రాష్ట్రాలకు 2013లో బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ కేటాయించగా ఇందులో ఉమ్మడి ఏపీకి 194 టీఎంసీలు ఉన్నాయి. బచావత్ ట్రైబ్యునల్ క్యారీ ఓవర్ స్టోరేజి కింద కేటాయించిన 150 టీఎంసీలూ ఇందులోనే ఉన్నాయి. బచావత్, బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునళ్లు కలిపి ఉమ్మడి ఏపీకి 1005 టీఎంసీలు కేటాయించగా, ఇందులోనే తెలంగాణ, ఏపీలకు వాటా ఎంతన్నది తేలాలి. ప్రస్తుతానికి బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపు 811 టీఎంసీల్లో వాటాలపై వాదనలు జరుగుతున్నాయి

## సమయ పాలన పాటించని వైద్యులు

-ఇబ్బందులు పడుతున్న రోగులు



**టీ మీడియా,సెప్టెంబర్16,కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సమయపాలన పాటించడం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం కావాల్సిన వైద్య సేవలు మంగళవారం 10 గంటలైనా వైద్య అధికారులు, సిబ్బంది లేక రోగులు ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్యులు ఎవరూ లేరు, ఒక్కరు మాత్రమే సిబ్బంది ఉండి సేవలు అందించే పరిస్థితి నెలకొంది.అధిక సంఖ్యలో వైద్యం కోసం రాగా వైద్యులు సమయానికి రాక రోగులు ఇబ్బందులు పడ్డారు.

## వ్యక్తిని చంపిన కేసులో బార్య భర్తలకు జీవిత ఖైదు

**టీ మీడియా,సెప్టెంబర్16, ఎండపల్లి :** జిల్లా కోర్టులో వ్యక్తిని చంపిన కేసులో బార్య భర్తలకు జీవిత ఖైదు. వివరాల్లోకి వెళితే పాతకక్షాల కారణంగా సెప్టెంబర్ 20,2016 సాయంత్రం 6 గంటల సమయంలో ఎండపల్లి గ్రామ మండల కేంద్రానికి చెందిన మల్లేశంను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ అతని భార్య విజయ కారప్పొడి మల్లేశం కళ్ళలో చల్లగా నారాయణ గొడ్డలితో మల్లేశం తలపై బలంగా కొట్టడం వల్ల మల్లేశంకు తీవ్ర గాయాల కాగా అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు.అడ్డుకోవడానికి వెళ్లిన రాజేశం పైన కూడా నారాయణ దాడి చేశారు.కాగా మృతుడి కూతురు ఫిర్యాదు మేరకు అప్పటి వెల్గటూర్ ఎస్సై వెంకటేశ్వర రావు నిందితునిపై కేసు నమోదుచేయగా,ఇన్స్పెక్టర్ ఎడ్లమహేష్ఇన్వెస్టిగేషన్చేసి చార్జీషీట్,దాఖలుచేసి నిందితులైననారాయణ, విజయలనుకోర్టులోహాజరుపరచి సాక్షులను విచారించిన ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ అండ్ సీజన్స్ జడ్జ్ నారాయణ నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 7,వేల రూపాయలు జరిమానా విధిస్తూ సోమవారం సంచలనమైన తీర్పును వెల్లడించారు.ఈ సందర్బంగా జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ. సమాజంలో నేరం చేసిన వారు ఎవ్వరు కూడ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,న్యాయనిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు అమలు పరిచేలా చేస్తారని సూచించారు.పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ మహేష్,వెల్గటూర్ ఎస్.ఐ వెంకటేశ్వర రావు,సిఎం ఎస్ఎస్.ఐ శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ కానిస్టే బుల్ రాజు,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగాఅభినందించారు.